*మనిషిని తీర్చిదిద్దేవి పరిస్థితులు. అణచివేయడమూ కద్దు. ఎదిర్చే శక్తి లేని వారికి సమాధానపడడమే మార్గం. శక్తి ఉండీ ఎదిరించక, సమాధానపడక సందిగ్ధ స్థితిలో పడితే ఏమౌతుంది?*

---

**ఆనాటికీ** ఈనాటికీ మధ్య వ్యత్యాసాన్ని చూపించడానికి చాలా నిదర్శనాలు చెరిగి పోకుండా మిగులుతున్నాయి సమాజానికి. ఠాగూరు అన్నట్టు 'కాలం చెక్కిలిమీద ఘనీభవించిన కన్నీటి చుక్క' తాజ్‌మహల్. అవును, ప్రేమించే ప్రతి ప్రేమికుని హృదయానికీ అట్లాగే అనిపిస్తుంది వెన్నెల రాత్రిలో ఆ మెరుపు— స్వర్గీయమైన స్వప్నంలో ఓ సుందరమైన జ్ఞాపకం కలిసినట్టుగా—



సమాజం కుళ్లును ప్రక్షాళితం చేసిన గొప్ప రచనలు ఆనాటి వ్యవస్థకు ప్రతిబింబాలుగా ఈనాటి మార్పులో కూడా నిలిచి బ్రతుకుతున్నా యంటే అదే కారణంలా తోస్తుంది.

లయించే ముందు ప్రపంచంలోరేగే ఘోషలా గాలి పెద్ద పెట్టున వీచి ఆగింది.

ముసురుకున్న మబ్బులు చెదరి దిక్కులు వెతుక్కుంటున్నాయి.

ఒకటి రెండు నిమిషాలు పగిలిన కుండ లోంచి పాలల్లా వెన్నెల జారుతూంది లోకంమీదికి, నిర్నిద్రమైన జగత్తుకు లాలిపాటలా. ఈలచెట్లు జావ్యమంటున్నాయి.

వెన్నెల వెతుక్కుంటూ ఆ ఇంటిముందు ఆగింది చటుక్కున, ఏదో జ్ఞాపకం వచ్చినట్టు.

వాకిలంతా గడ్డి. ముళ్లచెట్లు. ఇంటికి ఓ పంచన పెంకులు కూలి ఓ కంత ఏర్పడింది.

బయటవేసిన తలుపుమీద తాళంచుట్టూ కందిరీగ గుంయ్‌మంటూ తిరుగుతూంది.

సాలీడు గూడులోనుంచి కాళ్లు తెగి క్రిందపడి దుమ్ములో దొర్లుతూ ఉంది.

సగం తలెత్తిన తెల్లత్రాచు మెరుపులా మెరిసి వెర్రిగా పూసిన పూల పరిమళంతో మత్తుగా పడగవాల్చి నిద్దరోతూంది.

కంతలోంచి వెన్నెల తొంగిచూసింది ఆ వైపు గదిలోకి. వెండి పట్టా మువ్వలు గల్లు మన్నాయి. ఉలికిపడి లోపలికి జారింది వెన్నెల.

ఎలుక పిల్ల బెదిరి మువ్వలు తెగి మిగిలిన వెండి పట్టాను ఈడ్చుకుపోతూంది కన్నంలోకి.

వెన్నెల నవ్వింది బీదగా. ఎలుక పిల్ల కళ్ళు మిటకరించి, గంతులువేసి, పట్టా అక్కడ వదలి పారిపోయింది.

వెన్నెల తెచ్చిన వెలుగు భరించలేక మేలుకు న్నాయి పట్టాలో మువ్వలు.

"నన్ను..." ఏదో చెయ్యబోయింది వెన్నెల.

"అవును. ఎరుగుదును. మైథిలితోపాటు ఎన్ని రాత్రులు పడుకున్నాను నీ ఒళ్లో! నీ చల్లనిఒళ్లో!"

"మైథిలి! అవును. ఏదీ?"

"ఆమె నడిస్తే నా శరీరానికి కొత్త సంగీతం అబ్బేది. కాని..."

"మరి ఇదేం? ఇక్కడేమిటి ఇట్లా పడు న్నావు?"

"మైథిలి లేదు. ఈ గదిలోనే... ఈ గది లోనే..."

"అంటే! ! —చెప్పవూ!"

వెన్నెల మరింత విశాలంగా జరిగి కూర్చుంది వింటూ—

"ఉండు. గతాన్ని పిలుస్తాను. తను చూపి స్తుంది అన్నీ— వీళ్ల చరిత్రలన్నీ. వినడంకాదు."

"సరే. పిలు."

గతం ఎక్కడినుంచో మాట్లాడుతూంది; అనంతాల్లోంచి.

"కళ్లు మూసుకో!"

"ఎందుకూ?"

"ప్రశ్నించకు. వీళ్ల జీవితాల్ని—గాథల్ని— విడివిడిగా చూడు—అలా—ముందుకి చూడు."

చర చర చర పదకొండు 'నెలల' తెరలు తప్పుకున్నాయి. ఏమీ కనిపించలేదు.

"కనిపించటంలేదు ఏమీ!"

"ఉండు. ఆఖరి తెర విడుతోంది చూడు." మళ్లీ అదే కంఠం గంభీరంగా మరింత దగ్గరైనట్టు.

అస్పష్టంగా ఏవో చుక్కలు ఎదిగి ఆకృతులు దాల్చి....

వెన్నెల మూగగా కూర్చుంది కళ్లు మూసు కుని. ఎదిగిన చుక్కలు మనుష్యులై—తరవాత—

• • •

"చాలా దూరం వచ్చిందన్న మాట వ్యవ హారం. ఆఁ—బావుంది. మహ భేషుగ్గా ఉంది. నేచెప్పినట్టు చెయ్యక చెప్పిన మాట విను!" అవధానుల వారు తుండుతో ముహం తుడుచుకుంటూ భోజనాలింట్లోంచి వెళ్లిపోయారు.

శ్రీహరి భోజనం చేస్తూన్న వాడల్లా ఒక్క సారి ఆగి తలపైకెత్తి దించుకున్నాడు, ఏదో సమాధానం చెబుదామని. కాని నోటంట మాట పెగల్లేదు. కళ్లల్లోకి నెత్తురు కోపంగా ప్రవ హించింది. తల్లి బ్రతిమాలుతూంది కళ్లతో ఏం మాట్లాడవద్దన్నట్టుగా. మజ్జిగ పోసుకుని భోజనం ముగించి గబ గబ బయటికి వెళ్లి పోయాడు. అవధాన్లుగారు చిన్నఅద్దంలో చూసుకుని నుదుట బొట్టు దిద్దుకుంటూ వచ్చి పీటమీద విస్తరిముందు కూర్చుంటూ అన్నారు ఆవిడతో:

"ఏ? అయిందా—వెళ్లాడా?"

"ఆఁ వెళ్లాడు."

"ఏఁ వంటాడు?"

"ఏఁ వంటాడూ? మొన్న చూసొచ్చిన ఆ సంబంధం అయితేగాని చేసుకోనని చెప్పేశాడు."

"అయితే అన్నీ వా డిష్టాలే నన్నమాట."

"ఏమో!"

"వాన్చకు. ఇంకా పెద్ద వెధవలు బతికి ఉప యోగం యేవిటి?"

"పోనీ ఆ సమంధమే చేస్తేనో?"

"నువ్వూ అదేఅన్నావ్? ఆడది నోరుమూసుకు పడుంటేనేగాని ఈ కొంపలో ఏ పనీ ముందుకి సాగదు. అది వంశాచారం. మొదట్నించీ అలా సాగుకొస్తోంది. అన్నం వడ్డించు. మ్యాలుకి టైమవుతోంది. కనక అట్టే సమర్ధింపులేం చెయ్యక నచ్చచెప్పి ఒప్పించు."

"ఏమోనమ్మా! చెపుతూనే ఉన్నాను. నావల్ల కాదు. మీరే చెప్పండి. ఏం ఇష్టాలో, ఏం లోకమో?"

"నీకు చేతకాకపోతే నేను—తెలిసిందా—నేను చెబుతాను—చాలు. కాస్తమంచితీర్థం వడ్డించు."

సంభాషణంతా పక్కగదిలోంచి వింటున్నాడు శ్రీహరి. గుండెల్లో నిప్పులు రగులుకుంటున్నాయి. ఖర్మ నోరు పెగలదు! ముందు అనుకుని ఏం మాట్లాడాలో వరసలో పెట్టుకొని వెళ్లినా,




చదవండి! చదివించండి!!

చక్కని సాహిత్య పరిచయమునకు
మా స్వంత ప్రచురణములు

1. నారాయణభట్టు నోరి నరసింహశాస్త్రి రూ. 7—50
2. రాగరంజిత వింజమూరి లక్ష్మి రూ. 1—75
3. పరాధీన రాఘవ రూ. 2—00
4. రాజేంద్రప్రసాద్ ఉపన్యాసములు 1952—56 రూ. 5—00
5. మిగిలినది ఒక్క సితారు (రేడియో కథలు) ఘట్టి రూ. 2—00
6. భారతదేశ పుణ్యక్షేత్రములు శిష్ట్లా రూ. 6—00

వివరములకు, పూర్తి కేటలాగుకు నేడే వ్రాయండి:

**వాహినీ పబ్లిషింగ్ హౌస్,**
గవర్నరుపేట—విజయవాడ 2.

**దగ్గునివారిణి**

తిరగపెట్టకుండా దగ్గును యిప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు. 157—15. ట్రయల్ 12—13.

**చెవుడు**

పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147—15. ట్రయల్ రు. 17—97న.పై.

**కంటిలోని పొర**

పక్వమైనా, కాకపోయినా, ఆపరేషన్ లేకుండా రు. 87.97 న. పై.లకు తప్పక నయం చేయబడును.

జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

**DR. SHERMAN, F.C.S.**
**181, R. N. Guha Road, Calcutta-28.**

## తెలుగు పాఠకులకు అపూర్వావకాశం:

### సరస సాహిత్య ప్రణాళికా సభ్యులకు 20% తగ్గింపు

| | | |
|---|---|---|
| కృష్ణవేణి | ముప్పాళ రంగనాయకమ్మ | 5—00 |
| పేకమేడలు | ,, | 3—00 |
| తాలి పజిలీ | యద్దనపూడి సులోచనారాణి | 3—00 |
| కుంకుమరేఖలు | పి. సరళాదేవి | 3—00 |
| అంటకదలి | శ్రీమతి శారదావార్ బి. ఏ. | 3—00 |
| కెరటాలు | అపూర్ణ | 3—00 |
| గౌరి | భట్టిప్రోలు కృష్ణమూర్తి | 4—00 |
| బాటసారి | రావూరు సత్యనారాయణ | 4—00 |
| ముసుగుతొట్టు | విరాజీ | 3—00 |
| కన్నముఖాలు | అందే నారాయణస్వామి | 3—00 |
| మోహన వంశి | 'లత' | 4—00 |
| వారిజ | ,, | 4—00 |
| దీపకళిక | ,, | 4—00 |
| అతనొక్కడు మగువలు ముగ్గురు | ప్రఫుల్లారాణి | 2—00 |
| గోడమీద బొమ్మ | బలివాడ కాంతారావు | 2—50 |
| బాణభట్టుని స్వీయచరిత్ర | ద్వివేది | 7—50 |
| మంత్రశక్తి | శ్రీమతి అనురూపాదేవి | 5—00 |
| నవహంసి | ప్రబోధ్‌కుమార్ సన్యాల్ | 4—00 |
| మజిలీ | వనఫూల్ | 2—00 |
| సప్తపది | తారాశంకర్ | 2—00 |
| జల్సాఘర్ | ,, | 2—00 |
| ఉత్తరాయణం | ,, | 4—00 |
| న్యాయవిచారణ | ప్రేమేంద్ర మిత్రా | 2—00 |
| ఆత్మబంధువు | — | 2—00 |
| వికారిణి | శ్రీమతి ఏ. విజయలక్ష్మి | 4—00 |
| యమున | ,, | 5—00 |
| ఉపాసిని | ,, | 2—00 |
| మాయామృగం | డా. నీహార్ రంజన్‌గుప్త | 4—00 |
| పతనం | గోర్కీ | 2—00 |
| నానా | ఎమిలీ జోలా | 1—50 |
| తన్త్రారామం | | 4—00 |
| బీదలపాట్లు | విక్టర్ హ్యూగో | 12—50 |
| అస్తమయం | ఒహెన్‌డాక్ యే | 3—00 |
| దీర్ఘయాత్ర | వ్లాదిమిర్ రాబిక్ | 2—00 |
| పద్మానదిలో పల్లెవాడు | మాణిక్ బంద్యోపాధ్యాయ్ | 3—00 |
| కంటకం | రవీంద్రనాథ ఠాకూర్ | 5—00 |
| అతిథి కథ | ,, | 3—00 |
| కరుణ | ,, | 2—00 |
| ముక్తధార | ,, | 2—00 |
| ఎఱ్ఱగన్నేరు | ,, | 2—00 |
| బాంసురి | ,, | 2—00 |
| చీకటి గదిలో రాజు | ,, | 2—00 |
| గీతాంజలి | ,, | 3—00 |
| నటీపూజ | | 2—00 |

ఒకేసారి 10/— పైన ఖరీదుచేసే సరస సాహిత్య ప్రణాళిక సభ్యులకు 20% తగ్గించి పోస్టుఖర్చులు భరించి పంపుతాం. ఇతరులు పోస్టు ఖర్చులు భరించాలి.

వి వ రా ల కుః

**దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ-2.**


# స మా ధి

తండ్రి మొహం కనిపిస్తున్నప్పటికి—అందులోనూ ఆ వాదించే పద్ధతి చూస్తే—ఒళ్ళు మండి, కసిలో, తోచే ముక్కకూడా తోచకుండాపోతుంది. గొప్పమంట మండుతూంది లోపల. కాని, మండి మండి మసి కావలసిందే కాని దారిలేదు.

హఠాత్తుగా ఉద్యోగాలకు పెట్టిన దరఖాస్తులు ఫలించి, ఎవళ్లేనా ఉద్యోగం ఇవ్వకూడదూ! ఈ ఆర్థిక బానిసత్వం వదలుతుంది. దానితో ఒక స్థిరమైన పట్టుదొరికితే గుండె నిబ్బరం దానంతట అదే వస్తుంది.

మనిషికి జంకు, సందిగ్ధం, మొహమాటం, చెప్పిన మాటకు ఎదురు చెప్పలేకుండా లోపల ఉన్న స్వంత ఆలోచనను 'వినయం' ముసుగులోకి కుక్కి తన అశక్తతను గతిలేక నిందించుకోవడం అనేవి, ఇంకొక మనిషి అధీనంలో ఉండి, అన్నివిధాలా అతనిపై ఆధారపడి ఉండడమే కారణంగా అనిపించింది శ్రీహరికి. అది ఒక ఆయుధంగా తీసుకుని తన తండ్రి శాసిస్తూంటే, చూసి ఊరుకోలేక లోపలలోపల రగిలేకంట ఏం చెయ్యలేని తనం అతన్ని బానిసగా చేసింది.

మంచం మీద పడుకుని అటూ ఇటూ దొర్లుతున్నాడు.

మెలకువకు, నిద్రకు మధ్య సరిహద్దులో మెల్ల మెల్లగా మాటలు వినిపిస్తున్నాయి.

"రాండి పిన్నిగారూ. భోజనాలయ్యాయా?" తల్లి గొంతు; అవతల ఆవిడ ఏదో సమాధానం. అస్పష్టంగా కొన్ని మాటలూ, గుసగుసలూ మళ్లీ గొంతుకలు పెద్దవయాయి.

"ఆఁ—అబ్బాయి హరి పరీక్ష అయ్యాట్టగా? రెండోవాడెక్కడే చదువుతున్నాడన్నావు?"

"ఆఁ. మరేనండి. హరి బి.కాం.అయాడు. రెండో వాడు కాలేజీలోచేరాడు నిరుడే. ఏమిటో అన్నీ సమస్యలేనండీ, వెధవ సంసారంలో." తల్లి గొంతు; అవతల ముసలి గొంతులోంచి ఏదో సానుభూతి.

"ఇంతకీ అంత అనుకోవాల్సినంత బాధ ఏం వచ్చింది నీకు?— రేపో నేడో కోడలు వస్తుంది. నువ్వు కాళ్ల జాపుకు కూర్చోవచ్చు. ఏమిటో ఈ రోజుల్లో ఇదోటి. బాధలు ఉన్న వాళ్ళు ఉన్నాయని ఏడుస్తూంటే, లేనివాళ్ళు లేదని విచారిస్తున్నారు. బాగానేఉంది నీ వరస!"

"అయ్యో! దానికే? కాళ్ళు జాపుకు కూచోలేకే ఈ బాధంతానూ. అనుకోవాల్సిం దేమిటి అంటున్నారు. అంతా అనుకోవాల్సిందే. మనలో మన మాట. మొన్న—మీకూ తెలుసునుకుంటా—ఎవరో బేంకాయన ఆమధ్య పిల్లనిస్తానంటూ రావడం, ఆయనా, వాడూ, మా అన్నయ్యా వెళ్లి చూడడం..."

"ఆ... ఆ.... తెలికే— మన్వేగా చెబుత—"

"ఆఁ దానిగురించే బాధంతా, చూసొచ్చారు. వా ణ్ణడిగారు. నచ్చింది. ఇంకేం చూడొద్దు

స్థిరపరచమన్నాడు. సరే. అవతల్నించేం మాట తేల్లేదు. మళ్లీ మొన్న మొన్న వాళ్లే కదిపారు. అంతపొమ్ము కాకుండా కొంచెం ఇటుగా చెప్పమనీ, అబ్బాయికి మేమే ఉద్యోగం వేయిస్తామనీ. ఈయన సంగతి తెలియని దెవరికిలెండి? పోనీ, వెధవ డబ్బు శాశ్వతమా? పిల్లాడు ఇష్టపడ్డాడు గదా, చెయొచ్చా? అబ్బే! పిల్లేడు, పొమ్మన్నారు. ఆ తరవాత తెలిసొచ్చింది ఒకరివల్ల—అసలు ముక్క. వీడు ఆ అమ్మాయిని తప్ప చేసుకోనని భీష్మించుక్కూచున్నాడని ఎవళ్లో వాళ్ల దగ్గర జారారట. అంతే. 'అది కారణంతప్ప ఇవ్వలేక కాదు తెగులు. ఎవళ్లకోసం?' అంటారాయన. వాడిసంగతి ఇంక చెప్పతరం కాకుండా ఉంది. నా దగ్గర గొణుగుతే నేనేం చెయ్యగల్ను చెప్పండి?"

అంతా విని శేని దుఃఖం వులుముకుంటూ అవతలినుంచి—"కాదూ, మరి బాధా, బాధన్నరా? ఇంతకీ కాలం, లోకం అలా మారిపోతున్నాయి. అయితే అది ఒదులుకున్నట్టేనా?"

"అన్నమాటే. మొన్న మొన్న ఆయనవేపు దూరపు బంధువు వొచ్చారు ఒకామె—పిల్లనిస్తా నంటూ. అనుకోవడం, తాంబూలాలకి రోజు నిశ్చయించడం—అన్నీ అయిపోయాయి."

"శబాసు! అబ్బాయి ఒప్పుకున్నాడా?"

"అదేనండీ. ఏమీ తేల్చడు. లోలోపం పీకులాడితే చావనా? ఏ ముక్కా ఖణిగా చెప్పడు కద!"

"బాగానేఉంది."

"ఇవాళ తేల్చాడు మొత్తానికి—నే చేసుకోనూ అని. వాళ్ల నాన్న ఒకటే చిందులు. ఇందాకటి వరకూ అదేభాగ్యం. ఓ గంట క్రితమే బయటికి వెళ్లారు."

"ఎప్పుడుట తాంబూలాలు?"

"ఎల్లుండే. కొంపలు మీదికి తెచ్చావురా నాయనా, ఎలాగో ఒప్పుకుందూ—అని నచ్చచెప్ప లేక చస్తున్నాను. ఆ పిల్ల యెవరో, ఆ అమ్మాయిని తప్ప చేసుకోడుట. దిక్కు మాలినపంతం!" తల్లి దుఃఖం.

బియ్యం చెరుగుతున్న చప్పుడు తప్ప మాటలు లేవు కొన్ని క్షణాలు.

"తేడా ఎంతలో వుందిట వాళ్లక్కీ, వీళ్లకీని?"

"ఎంతేవిటి? తేడా అయ్యాక తేడాయేట ఆయనకి. 'మంచిది, సత్సంప్రదాయం అనేవి చూసి, ఎన్నికచేసి, చేసేవాణ్ణి నేనుండగా—అదొక్కర్తే నేవిటి ఈ లోకంలో—ఇంతోటి లోకం ఏమై పోదు' అని పెద్ద బోధ వాడికి, నిన్న. అక్కడేం నోరు పెగలదు వాడికి. విని చాటున పళ్లు పిండుకుంటే ఏం ప్రయోజనం? ఏమేనా అంటే ఎక్కడికన్నా..."

"ఆ—వాళ్లెన్నా మరీ భయం! ఎక్కడికీ వెళ్లడు. హరి సంగతి ఎరుగని దేవేటి! లక్షణంగా తండ్రిచెప్పినట్టే చేస్తాడు. నే చెబుతా—ఉన్నాడా, లోపల?"

"ఆ—"

"నాయనా హరీ! ఓమాటు ఇలా రామ్మా!"

హరికి ఒళ్లు అంటుకుపోతూంది. ఈ నీతి ప్రవచనాలకు.

ఆ అమ్మాయి ఎవరో, ఎందుకు చేసుకుంటా మన్నారో, తాంబూలా లేవిటో, అంతా ఇబ్బంది గానూ అర్థరహితంగానూ కనుపిస్తూంది, హరికి. ఈ క్షణంలో మాట్లాడితే నోటంట తిట్లు తప్ప ఏం రావు.

అందుచేత ఉలకక, పలకక అవతలినైపు తిరిగి పడుకున్నాడు. గతిలేకపోతే ఉచితంగా వచ్చే కన్నీళ్లని మింగుకుంటూ.

• • •

మనుష్యులో ఆత్మీయత, సద్భావం ఎట్లా ఉంటాయి?

నిరంతరం భయంతో కూడిన వినయాన్ని బుద్ధిమంతనంగా వ్యవహరిస్తే, భోజనా నంతరం తాంబూలం నవులుతూ మత్తుగాచేసే నిర్ణయాల్లో మొదటిదిగా జమచెయ్యవచ్చునేమో! కొంతవరకూ చదువు, ఎక్కడో హఠాత్తుగా ఆగడం, చుట్టూ పరకాయించి ఓ బంగారపు బొమ్మతో పెళ్లి, నిరంతరం ఉపిరినలనని ప్రచండ ఘోషలో, ప్రపంచపు ఉమ్మడి మూకలో కలిసి కళ్లుమూసుకు జీవించెయ్యడం, అతరికి 'ప్రయోజకుడు', 'బుద్ధిమంతుడు' మొదలైన తనకు కనపడని, వినపడని మాటల ఓదార్పుతో, దొంగ కన్నీళ్ల అనుపానంతో, నాస్తికతలోకి లీనం కావడం— ప్రపంచమార్గంగా నిర్ణయించ వచ్చునిపించింది శ్రీహరికి.

సాయంత్రం ముసురుకోబోయే చీకటి సముద్రపు హోరులోకి కరిగి ప్రవహిస్తూంది.

మరణించే ముందు మనిషి చూపులాగు గుడ్డి వెలుగు.

వ్రాసిన ఆ ఉత్తరం పదిహేనోసారి చదివి, మడిచి ఆలోచిస్తున్నాడు శ్రీహరి.

ఆత్మహత్య చేసుకోవడం తనకు అసహ్యం, చేతకానితనంగా తోస్తూంది. ఏం సాధించినా బతికి సాధించాలి గాని చచ్చి చేసే దేముంది? పిరికితనం! తల్లిచేసే హితబోధ జ్ఞాపకం వచ్చింది. నిజమేనేమో! చేతకాక చావడం తనకు భయం కొంత.

మళ్లీ మడత విప్పి చదివాడు చివరి వాక్యాలు. వెనకనుంచి ఓ చెయ్యి వచ్చి ఉత్తరం నలిపి పట్టుకుంది. ఉలిక్కిపడి వెనక్కు తిరిగాడు శ్రీహరి.

"ఏమిటే పిచ్చివని?" అన్నాడు.

"ఒకపని పిచ్చిగా జరిగేటప్పుడు దానికి ఇంకో పిచ్చిపనే మందులా తోస్తూంది!" శ్రీహరి సమాధానం చెప్పాడు.

"ఎక్కడికో వెళ్ళుతున్నానని రాశావు ఇందులో. ఎక్కడికి?"

"తరవాత అనేది తర్వాతే నిర్ణయించుకోవడం. జరగబోయేదాన్ని ఊహించడం భయం నాకు."

"ఏం నిర్ణయం లేకుండా వెళ్లి నువ్వు చేసే దేమిటి?"

"ఆ క్షణానికి ఉచితమనిపించింది."

"అంతకి తప్ప వేరే మార్గం లేదన్న మాట. అసలెందు కిదంతా? మొన్న ఆ సంబంధం గురించేనా? ఏ—అంతలా ప్రేమించావా ఆమెని?"

"లేదు. నాకు చేతకాదు కూడాను. ప్రేమించడం. కాని, నా కెందుకో ఇష్టం. ఎందుకు? అని ప్రశ్నిస్తే ఇదని చెప్పలేని ఇష్టం. దాన్నే ప్రేమగా నిర్వచిస్తానంటావా? ఇష్టం వచ్చిన్ను."

"అమాయ్యం అన్నమాట!"

"అంతేకాదు. అనిర్వచనీయం కూడా."

"బావుంది."

"ఏవిటి? నా ప్రేమా? నా నిర్వచనమా?"

"రెండూనూ—కాని, హరీ—ఒక్కటి ఆలోచించు. ఇంకా కాన్వొకేషన్ ఐదారు నెలలదాకా కాదు. అధమం నీ దగ్గర ప్రొవిజనల్ సర్టిఫికెట్ కూడా లేదు. ఉట్టినే బి.కాం. పాసయ్యానని చెప్పుకోవడం తప్ప నీకు రుజువు లేదు. అది చేతిలో పడేవరకూ నీకు తిండిలేదు. అనవసరంగా తొందరపడుతున్నావు."

"నిజంగా తొందర పడుతున్నా నంటావా?"

"ఆ— కాకపోతే మరేవిటి? ఇప్పుడు మచ్చి



స ర స్వ తి

(శిల్పం)

ఫోటో—ఉద్యోగ్ సంఘ్ (కలకత్తా-23)

క్కన్నించి వెళ్లిపోయినా ఆ అమ్మాయిని ఎలాగా పెళ్లిచేసుకోలేవు."

"ఎందుకు చేసుకోలేను? పెళ్లికి నే ఒప్పుకున్నానని చెబుతాను. ఆ కట్నం కూడా వద్దంటాను."

"ఓయి వెర్రివాడా! వాళ్లసలు ఆమెని నీకిద్దామనుకున్నది ఎందుకు? మువ్వొక్క గ్రాడ్యుయేటువి. నేడో రేపో మంచి భవిష్యత్తు ఉన్నట్టు కనిపించింది. అంతో ఇంతో నీ వెనకాల ఆస్తి ఉంది. ఆ అమ్మాయి సుఖపడుతుంది అనిపించింది. అందుకనే ఆ కట్నం ఎర. ఇప్పుడు మచ్చిలా వెళ్లామనుకో. ఏకం ఉందని ఇప్పుడు? ఆస్తికి నీళ్లు వదలుకున్నట్టే. డిగ్రీయా ఇంకా చేతికి రాలేదు. ఇంకేంచూసి నీ కిస్తారు? నీతోపాటు

ఆకలిలోనూ, దరిద్రంలోనూ మాడనివ్వడానికి, ప్రేమతత్వంలో విహరించనివ్వడానికీ కూతుర్ని కష్టపెట్టేటంత ఉదారులు కారయ్యా వాళ్ళు. నీ ఆస్తిని బట్టీ, చదువునుబట్టీ ఇస్తామన్నారు గాని నీ హృదయాన్నిబట్టిగాదు నాయనా. అసలు హృదయంలేకపోయినా ఇబ్బందిలేదు వాళ్ళకి. 'కూతురు కష్టపడక్కర్లేదు' అనేటందుకు బాహ్యమైన పరిహద్దులు వాళ్ళని తృప్తిపరుస్తాయి. అంతే వాళ్ళు చూసేది. నాకు హృదయముందయ్యా, నేనామెని కష్టపెట్టను, ఎంత దరిద్రంలోనున్నాసరే అని గొంతు చిల్లులు పడేలా అరిచినా అది ఒట్టి కంఠశోష."

మురారి ప్రసంగం హరిని మళ్ళీ ముందుకూ వెనక్కూ ఊపుతూంది. అయినా మొండిగా అన్నాడు: "ఏం? డిగ్రీచేతికి రాకపోయినా గెజిట్ పబ్లికేషన్ ఉంటుందిగా?"

"అంత అవస్థ ఎందుకు?" అన్నాడు మురారి.

"ఈ జైలు వదలడానికి."

"సరే అసలు నువ్వు వెళ్ళేదెందుకు? ఆ అమ్మాయితో జరగలేదనేగా? ఇప్పుడు నువ్వు వెళ్ళినా జరగదుగా?"

"అందుకోసం కాదు. అసలీ జరిగే పెళ్ళి ఇష్టం లేక."

"నువ్వు ఆమెని చూశావా, ఇష్టం లేక పోవడానికి?"

"చూశాను, చాలా రోజులక్రితం. ఈ మధ్య చూడలేదు. చూసిన వాళ్ళు బాగానే ఉంటుందన్నారు. నగలూ, డబ్బు కూడా ఉండచ్చు. కాని, నాకు ఇష్టం లేదు. నాకు నచ్చదు ఆ అమ్మాయి తత్వం, నే ఎరుగున్నంతలో. విన్నదాన్నిబట్టీ, నాకు తెలుసున్నదాన్నిబట్టీ చూస్తే నా అభిప్రాయాలకి పూర్తిగా వ్యతిరేకంతను. కాక పోయినా, మొదటినుంచీ ఒక అయిష్టం ఏర్పడి పోయిన తరువాత ఆ మనిషిమీద ఇష్టం అలవరచుకున్నా అది తాత్కాలికమే అవుతుంది. నీకు తెలుసుగా, స్త్రీపట్ల నా విశ్వాసం. గౌరవం? అవి అంతర్లీనంగా ఎంత బలంగా నాలో పనిచేసినా ఇష్టం లేని ఈమెని చేసుకుని ఏదో కసితో హింసించ లేను."

"అసలెందుకు హింసించాలి? నిజంగా నీకు స్త్రీపట్ల అంత గౌరవం, విశ్వాసం నవకే ఉంటే, నువ్వు ఏ స్త్రీపట్ల నన్నా సరే అది ప్రదర్శించ గలిగినప్పుడే అది సార్థకం అవుతుంది. అందమైన స్త్రీని ప్రతివాళ్ళూ నెత్తిమీద పెట్టుకుంటారు."

"అన్నావా? ఆ ప్రశ్నలు అడగడానికీ, నీ సమర్థనకీ కొంతఅర్థంలేక పోలేదనుకో. అయినా వచ్చే చిక్కు—నాకుమాత్రం—అందం అనాకారితనం అనేవాటితో కాదుగదా? అసలు ఎవళ్ళకేనా సంఘర్షణ అనేది ఏర్పడేది ఎప్పుడంటే, మనస్తత్వాలు కలియనప్పుడు"—

"అలా ఆగు. అయితే నీ మనస్తత్వం ఆ బేంక్ మేనేజర్‌గారి కూతురుతో కలుస్తుందని ఎలా చెప్పగలవు? ఆ సంఘర్షణ అనేది మీ మధ్య మాత్రం రాదా?"

# సమాధి


"మంచిప్రశ్న. ముందే చెప్పాను, నాకు ఈ—ఈమెఅంటే ఇష్టమని. మనం ఒక వ్యక్తిని ఇష్టపడ్డా మనుకో. వాళ్ళు చెప్పేది మన కెంత విసుగు కలిగించేదయినా, మన అభిప్రాయానికి వ్యతిరేకమైన దయినా సరే—ఆ ఇష్టతవల్ల లొంగి ఏం చెయ్యమంటే అది చేస్తాం. అదే ఈ ఇష్టంలేని అమ్మాయి సంగతే తీసుకో. ఎంతో మంచిగా, నాకు ఉపయోగపడే విషయం గురించి చెప్పి, అది చెయ్యమనే వేధించిందనుకో. నేను అదే చెయ్యను. కారణం తనమీద అయిష్టత. తను నాకు చెప్పడమేమిటని నిరసన. అందుచేత మొదటినుంచీ ఏర్పడ్డ ఒక విధమైన ఆమెమీది అయిష్టతని ఇష్టతగా మార్చుకొని నాన్న తాలూకు మట్టాన్ని చేసుకోలేను. ఓవేళ చేసుకున్నా, ఏదో అసహ్యం, జుగుప్స అనుక్షణం పీడిస్తాయి. నాకు తెలీకుండానే అసహ్యకరంగా ప్రవర్తిస్తాను. ఈమెవల్ల కదా నేను నా కిష్టమైన వ్యక్తికి దూరమౌతి!—అనే కసి ఒకటి అకారణంగా ప్రబలుతుంది. పాపం! తనేం చేసిందని, నన్ను అలా హింసించడానికి? నరక జీవితం నరకంచేసుకునే కంటె ఇలా దూరంగా ఎక్కడికేనా పోవడం మంచిదేమో అనిపించింది."

"ఏం—ఆ అయిష్టత అరికట్టలేవా?"

"లేను."

"అది నీ బలహీనత. కొన్ని మనం ప్రయత్నించి సద్దుకోవచ్చు. కాదు, అలా సద్దుకోదలుచుకోలేదు—అని భీష్మిస్తే అది మూర్ఖత అనిపించుకుంటుంది!"

"ఏమను? నాకీ పెళ్ళి ఇష్టంలేదు. ఎల్లుండి ఏవో తాంబూలాలూ హడావిడీట. అందుకనే రేపు పొద్దుటే నేను ఇల్లింటికి, ఆ బేంక్ మేనేజర్ గారింటికి వెళ్ళి ఆ అమ్మాయిని నే



భారవాహుడు

చిత్రం—పొటూరి ప్రసన్నం (తాండూరు)

అడిగేస్తాను, వస్తావా అని. వస్తానంటే లేవదీసుకు చక్కా పోతాను."

శ్రీహరి ఆవేశంగా చెబుతూంటే మురారి నవ్వాడు. చీకటిలో అతని పళ్ళు తళతళ మెరిశాయి.

"ఏం—నవ్వావెందుకు?"

"హరీ నిన్నుచూస్తే జాలేస్తోంది నాకు. పాపం, ఏదో చెయ్యాలని గొప్ప పథకం ఉంటుంది నీ మనస్సులో. కాని సు వ్యాచరించలేవు. నీకు నిజంగా ఆ శక్తి ఉంటే మీనాన్నగార్నే ఒప్పిద్దువు. ఓవేళ నువ్వు సాహసించి ఇక్కణ్నించి దాటినా మీ నాన్నగారి హెడ్‌మాస్టర్ గిరీ పలుకుబడి నిన్ను వదలకుండా పట్టుకొని మళ్ళీ ఇక్కడికే లాక్కొస్తుంది. ఇలా ఏదో బలవంతంపెట్టీ, భయంపెట్టీ నిన్ను లొంగదీయాలని నా ప్రయత్నం కాదు. వినయితే, అసలు సంగతి. నాకు జరిగిన పెళ్ళి మతరామూ నా కిష్టంలేదు. నీలాగ ఎవర్నీ ఎన్నుకోలేదు కూడా. ఏదో ఆదర్శంగా ఉండేలా గొప్ప సంస్కరణ వివాహం చేసుకోవాలని ఆశించాను. రెండు కారణాలు నా తల వంచాయి, ఈ పెళ్ళికి. ఒకటి—నా ఆర్థిక స్థితి. రెండు—ఘర్షణల్ని సహించలేని నా మనస్థితి. కొన్ని కొన్ని క్షణాల్లో ఈ భార్యని వదిలేసి ఎక్కడికన్నా పోదామనిపించేది కసిగా. నిస్పృహ కలిగిన క్షణాలున్నాయి తెలుసా? కాని విచక్షణతో ఆగిపోయాను ఆలోచించే. కొన్నాళ్ళకి ఆమెపై అప్పటివరకూ ఉన్న నా దృష్టి బలవంతాన మరోవైపుకి తిప్పి అటునుంచి పరికిస్తే అప్పుడు ఆమెలో గొప్పతనం అర్థమయింది. జీవితంలో పలిగి అలవాటైపోయాను. అల్లాగని నిన్ను శేదపడి ఒప్పుకోమనను. నువ్వూ మళ్ళీ పెళ్ళి చూడు. అంతే. పెళ్ళిచేసుకో, ఏదో ఆవేశంతో జీవితాన్ని నరకం చేసుకోకు."

హరిచేతిలోంచి లాక్కున్న ఉత్తరాన్ని ముక్కలు చేసి దూరంగావిసిరేసి లేచి నిలబడ్డాడు మురారి. "నడు. ఇంక ఇంటికి పోదాం."

హరి పెద్ద ప్రశ్నార్థకంలా, అతనితో కదిలాడు.

ప్రపంచంలో బాధలన్నీ తనలోకి ప్రవహిస్తున్నట్లు సముద్రం రోదిస్తూంది—ఉప్పటి కన్నీరులా ఒడ్డుమీదికి విరిగి కెరటం నీరై జారుతూంది.

* * * *

క్షణాలూ, గంటలూ...గడిచిపోయి రోజులోకి కలిసిపోతున్నాయి.

పెళ్ళయిపోతూంది. సన్నాయి పాయిబు జుట్టంతా మెడమీద పడింది. డోలు వాడు విరుచుకుపడ్డాడు. మైథిలి పెళ్ళికూతురైంది. ఆ వేషంతో, ఆ నగలూ—నగలూతో ఒంటి చామనచాయ చిత్రంగా మెరుస్తోంది. నగల బరువుతో సృష్టించుకున్న ఓ కొత్త అందంతో.

హరి, ఏం చెయ్యమంటే అది చేస్తున్నాడు మౌనంగా. ఆమెకేసి చూడడానికి భయం. ఏదో వెలితి మనస్సులో.

కన్నీళ్ళు కంఠంలో కొట్టుకులాడుతున్నాయి.

సాహసించి ఓరగా చూశాడు. పొట్టి ముక్కు. చిన్న పెదవులూ, తలంటుకున్న జుట్టు నుదుటి మీదికి ఎగురుతూంది ఫాన్ గాలికి. లావుమెడ. ముక్కుకు పుడక, చెవులకు దుద్దులు, దీపాల మెరుపు.

లేచి నిలబడమన్నారు. బాజాలు దబదబ మన్నాయి. పుస్తె కట్టమన్నారు. చెయ్యి వణికింది. ఉరితాడులోకి తలదూర్చినట్టు తలవంచుక్కూర్చుంది.

అతని కంఠనాళాల్లో నెత్తురుకు బదులు కన్నీళ్ళు ప్రవహిస్తున్నాయి.

'అమ్మయ్య' అని నిట్టూర్చారు పెద్దలు.

దూరంగా స్తంభం దగ్గర ఓ వితంతువు వెర్రిగా ఏదో జ్ఞాపకం కలిగినట్టు నిలబడి చూస్తూంది.

పెళ్ళయి పోయింది.

వచ్చినవాళ్ళందరూ వంటలనూ, పందిరి అలంకరణనూ 'ఆహా!' అని మెచ్చుకున్నారు. హరి తండ్రిలో గొప్పసంతోషం. 'కొడుకుని చదివించాను. శాస్త్రబద్ధంగా పెళ్లి చేయించాను. ఉద్యోగానికి తయారుచేశాను. సంఘంలో ఓ వ్యక్తిత్వం కల్పించి, తనకి ఓ ఇంకొక వ్యక్తిని జోడించి, ప్రత్యేకమైన స్థలం కేటాయించి, సంఘం దృష్టికి ఒక పరిపూర్ణ వ్యక్తిగా తీసుకొచ్చాను. నా వ్యక్తిత్వం సార్థకమైంది. నా గృహస్థ జీవితంలో మొట్టమొదటి విజయం'—అనే ఊహలతో ఆయన మెదడు ఆనందంతోనిండింది!

పెళ్ళయి అప్పుడే ఒక రోజు! ఎంతవేగం, ఈ కాలానికి! అలాగ! అని ఆశ్చర్యపడితే కాక మరేమిటోయ్—అనేగా సమాధానం?

* * *

దీపం వెలుగుతూంది గదిలో. ఫాన్ హోరు సన్నగా ఉంది.

శ్రీహరి కూర్చున్నాడు ఒక్కడూ. తెల్లటి పక్కకేసి చూచి నవ్వుకున్నాడు.

మల్లెపూల వింత పరిమళం. స్వర్గీయదృశ్యాలు. ఏదో గొప్ప వెలుగు అతని కళ్లలో.

టేబిల్‌మీద మురారి ఇచ్చిన షర్బత్ సీసా కనిపించింది. లేచి రెండు గ్లాసుల్లోపోసి, చెంచాతో ఓ మారు కలిపి కూర్చున్నాడు, పుస్తకం తిరగేస్తూ. పేజీలు మధ్యలో ఒక కవరు కనిపించింది. చటుక్కున ఏదో స్ఫురించి, బయటకివచ్చి ఓ కుర్రాణ్ణి పిలిచి, పోస్టులో వెయ్యమని ఇచ్చాడు.

వచ్చి కూర్చున్నాడు.

లోపలికి ఎవరో గెంటిన ధ్వని, మువ్వల పట్టాల చప్పుడూ, బయట గొళ్లెం, అస్పష్టంగా నవ్వులూ—తక్కున తలెత్తాడు.

తెల్లటిచీరె. మెడను గంధం. మిలమిలమంటూ నగలూ. నుదుట బొట్టు. రెప్పలు క్రిందికి వాల్చి నించుంది.

తల దించుకున్నాడు, పుస్తకంలో లీనమై.

వచ్చి ఎదురుగా మంచం మీద కూర్చుంది, ఏదో ఊహిస్తూ.

అతనిలో ఏదో దడ, సంకోచం. నెమ్మదిగా లేచి షర్బత్ గ్లాసులు అందుకుని ఒకటి అతని పక్కన పెట్టి రెండోది తను చప్పరిస్తూ కూర్చుంది.

గ్లాస్ ఎత్తి గడగడ తాగి పక్కన పెట్టాడు. తలఎత్తి ఆమెకేసి చూశాడు, మళ్లీ.

పొట్టి మెడ. లేత పెదవులు. వికృతంగా నవ్వింది.

తలదించుకున్నాడు, పుస్తకం టేబిల్ మీదికి విసిరి.

* * *

తెల్లవారింది. తొమ్మిదయింది. బయటగొళ్లెం వీడింది. ఎవరో కొంటెగా, తలుపు గెంటారు. వెంటనే విడినాయి.

ఆశ్చర్యంగా ఒకామె ముందుకుచూసి కెవ్వన కేక వేసింది. ఇంటిల్లిపాదీ గదిముట్టూ మూగారు, ఎదుటకిచూస్తూ స్థాణువులై.

దీపం ఆట్లాగే వెలుగుతూంది. ఆమె మంచం మీద నిశ్చలంగా నిద్రస్తూంది. ఒంటిమీద నగలూ ఖరీదైనచీరా మెరుస్తున్నాయి.

అతను—ఆమె పాదాలవైపు క్రింద చతికిలబడి తల పాదాలపై ఆన్చి ఒరిగిపోయి ఉన్నాడు.

ఏదో సంతృప్తి, అతని ముఖంనిండా.

ఆమె కళ్ల రెప్పలు క్రిందికిజారి ఏదో నవ్వు, వేదాంతి చివరి ప్రవచనంలా.

గొల్లుమన్నారు.

* * *

మురారి కవరందుకుని చించాడు. ఒక్కటే కాగితం.

'నిజంగా పిరికి తనం కదూ? అసలు ఏం తేల్చుకోలేని సందిగ్ధతే మనిషికి బతికుండగా కట్టేసిన గోరీలాంటిది. జీవితం అంతా వ్యథలతో నింపుకునే కన్నా, ఈ గొప్పక్షణంలో—ఈ సజీవ సమాధి మంచిది కదూ? నువ్వు ఒకనాడు వర్ణించిన పార్సీ సమాధుల గులాబి తోటలో ప్రశాంతత, పరిమళం జ్ఞాపకం తెచ్చుకో. ఇంక విచారం ఎందుకు వస్తుంది?—శ్రీహరి!

అప్రయత్నంగా మురారి కళ్లంట జలజల నీళ్ళు రాలాయి.

గతం నిట్టూర్చింది. తెరలు చెరచెరా సాగి గాథ మూసుకుపోయింది.

వెన్నెల జాలిగా అంది: "అప్పుడే నేను లేను." మువ్వలపట్టాను కదిపి, "వెళ్లిపోతున్నా. కాని ఒక్కటి నువ్వొక్క దెలా మిగిలావు?" అంది.

"ఆమె పాదాలనుంచి జారి."

"నాకి విషాదం వినిపించడానికా?"

వెన్నెల బావురు మంది గదినంతనీ కావలించుకుని. చుక్కలు వెన్నెల కళ్ల చివరికి జారిన నీళ్లలా మెరిశాయి.

నిశీథిని వేడిగా నిట్టూర్చింది. పొగడపూల పరిమళంలో ఆనందం భరించలేక తెల్లత్రాచు తల కొట్టుకు మరణించింది.

వీధివైపు తాళం మీద కందిరీగ గింగురు మనడం మానింది.

సాలీడు కాళ్ళు తెగి దుమ్ములో మరణించింది.

ప్రశ్నలే ఊపిరిగా పీల్చే తమో నిర్మితమైన మేధ తలవంచుకు వెళ్లిపోయింది, ఇంక ఏం ప్రశ్నించడానికీ లేక.


ఎలుకపిల్ల చెంగున గెంతి తెగి మిగిలిన వెండి మువ్వల పట్టాను లాక్కుపోతూంది కన్నంలోకి.

మువ్వలు గలగల మన్నాయి.

"ఆడదాని గతే పట్టిందా నీకూను?"

"అవును. ఆభరణాన్నయినందుకు."

వెన్నెల తెల్లబోయింది. ఆ సమాధి బయట పూల పరిమళంలో మునిగింది, విషాదం మరిచి, ఆ గాథకు ఒక జ్ఞాపకమై. ★



విద్యుద్దీపాలలో రాష్ట్రపతి భవనం (న్యూఢిల్లీ)

ఫొటో—జి. శ్రీరామారావు (వాల్తేరు)